ఈనాడు విశాఖపట్నం
గురువారం 23 ఆగస్టు 2018

# జపాన్, దుబాయ్ దేశాలకు ఐఐఎం విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఐఐఎం (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) విశాఖపట్నం విద్యార్థులు 60 మంది జపాన్, దుబాయ్ దేశాలకు వెళ్లనున్నారు. ఈనెల 24న ఒక బృందం జపాన్‌కు, 26న మరో బృందం దుబాయ్‌కు బయలుదేరనున్నారు. మేనేజ్‌మెంట్ విద్యలో భాగంగా జపాన్, దుబాయ్‌లలోని అత్యున్నత పారిశ్రామిక సంస్థలను విద్యార్థులు సందర్శిస్తారు. సుమారు 15 రోజుల పాటు వీరి పర్యటన సాగుతుంది.